
# నిజం... నిద్రపోతోంది!



◆ రచన: "ఋషిశ్రీకోరా" ◆

భగవంతుని దయవల్ల ఉద్యోగ వచ్చింది భగవాన్లుకు. రేపే జాయిన్ అవ్వాలి. తను వెళ్ళబోయే ఊరు ఓ అడివనీ, బస్సుదిగి మూడుమైళ్ళు నడవాలనీ, డాక్టర్ కావాలన్నా చిల్లరసరుకులు కావాలన్నా పది మైళ్ళ దూరంలోనున్న పట్నానికి రావాలనీ తాను విన్నాడు. ఎలాంటి అడివైనా నాలుగొందలొచ్చేటపుడే మందమైనా ఉద్యోగాన్ని వదులుకోగలడా? అందుకే ఉద్యోగంలో చేరటానికి నిశ్చయించుకున్నాడు భగవాన్లు.

బస్సు, అది రెండెడ్లబండికన్నా హీనంగా వెల్తుందా గతుకుల రోడ్డులో దుమ్ము లేపుకుంటూ.

"మీరు దిగాల్సిన ఊరిదే"నని కండక్టర్ చెప్పటంతో సూట్‌కేస్ తీసుకొని దిగాడు భగవాన్లు, దుమ్ము లేపుకుంటూ వెళ్ళిపోతోంది బస్సు.

రోడ్డు కావలివైపున ఒక పూరిపాకతప్ప మరేమీ లేదక్కడ. అక్కడో కుర్రాడు సోడా బండొకటి పెట్టుకూర్చున్నాడు. అతను భగవాన్లవైపే చూస్తున్నాడు. అప్రయత్నంగా భగవాన్లు అటుకేసి నడిచాడు.

"సోడా కొట్టమంటారాండీ!" అడిగాడా కుర్రాడు. అసలైతే దప్పికగా లేదు భగవాన్లుకు, కానీ అతన్నుంచి కొద్దో, గొప్పో ఇనఫర్మేషన్ రాబట్టాలి గదా, ఆ ఊరుని గురించి, అంచేత సోడా త్రాగటం సబబనిపించి సోడా త్రాగాడు భగవాన్లు.

"తమరీఊరుకు క్రొత్తనుకుంటాను, ఎవరింటికెళ్ళాలి?" అడిగాడా కుర్రాడు. "నేను మీ ఊరిక్కి స్కూల్ మాష్టరిగా వచ్చాను."

"అలాగాండి! కూర్చోండి" అంటూ తను కూర్చునే స్టూల్‌ను ప్రక్కకులాగాడు. "ఆ! ఆ! ఫర్వాలేదు. నేను వెళ్ళాలి గానీ, ధర్మారావు గారిల్లెక్కడో తెలుసా?" ఏదీ, ప్రశిడెంట్ ధర్మారావుగారిల్లా!

"ఆ! ఆ! వారిల్లే"

తిన్నగా ఇలా గెళితే మీరు పాఠాలుచెప్పే ఇస్కూలొస్తాది, అక్కడి నుంచి కుడివైపుకు తిరిగితే ఓ గిలకల బావొస్తాది, ఆ బావి ప్రక్కగా వెళితే 'శాంతి నిలయం' అని పెద్ద అక్షరాలతో కోటలాంటి ఓ భవనముంటాది. అదే ప్రశిడెంట్ గారిల్లు అని చెప్పాడా కుర్రాడు. సోడాకు డబ్బులివ్వబోతే వద్దన్నాడు. ఫర్వాలేదుంచుకో అని పదిపైసలతని చేతిలో పెట్టి బయల్దేరాడు భగవాన్లు.

ఊరు ఫర్లాంగు దూరముందనగా స్కూలు ప్రత్యక్షమైంది భగవాన్లకు. తరూలతా పుష్ప సమూహాలతో స్కూలు ప్రాంగణం ముద్దులు మురిపిస్తోంది. కుర్రాడు చెప్పినట్లుగానే కొంతదూరం వెళ్ళేసరికి బావి వచ్చింది. ప్రక్కకు తిరగ్గానే దర్శనమిచ్చింది ప్రశిడెంట్ గారిల్లు.

తలుపులు తీసేఉన్నాయ్ ఎదురుగా ప్రశిడెంట్ గారూ, వారికిరువైపులా ఉన్న సోఫాలలో గ్రామ పెద్దలూ కూర్చుని సంభాషించుకుంటున్నారు. ఎదురుగా ఉన్నతను ప్రశిడెంటనీ ఇట్టే కనిపెట్టాడు భగవాన్లు. ఎదురుగా నూతన వ్యక్తి దర్శనమివ్వటంతో వారి చూపు అన్నీ భగవాన్లపై పడ్డాయి. భగవాన్ ప్రశిడెంట్ గార్కి, మిగిలినవార్కీ నమస్కార బాణాలు వదిలాడు.

"నువ్వెవరన్నట్లు" చూశాయా మొఖాలు.

"నేను మీ ఊరి స్కూల్లో...అంటూండగానే.

"ఆ! భగవాన్లనే పంతులివి నువ్వేనన్నమాట. కూర్చో, పంతులూ, కూర్చో" అని అగౌరవంగా ప్రశిడెంటు అన్నమాటలూ, సోఫాలో కూర్చున్న మిగిలినవారెవ్వరూ సర్దుకొని ఇతనికి చోటివ్వకపోవటం,

అక్కడ కూర్చోటానికి మరేమీ లేకపోవటం గమనించాడు భగవాన్.

"ఫర్వాలేదండీ, ఇక్కడ అద్దెకిచ్చే ఇల్లేదన్నా ఉంటే..."

"ఇప్పుడిపుడు ఇల్లు కావాలంటే ఎలాగోయ్? రెండ్రోజులాగు, అందాకా...ఆ! బాబూ, గోపీ!..."

"ఏమెటి నాన్నా" అంటూ వచ్చాడు గోపి.

"ఆ! చూడు బాబూ! వీడు మనూర్లో పంతులుగా వచ్చాడుట, ఇల్లు దొరికేదాకా మన గొడ్లపాకలో ఉంటాడు, శుభ్రం చేయించు.

అలాగే నాన్నా! అని గోపీ పూర్తిగా అనీ అనక ముందే మీకా శ్రమ అక్కర్లేదండీ; స్కూల్లోనే ఉంటాను, అంటూ నిమిషంకూడా అక్కడుండకుండా వడివడిగా వెళ్ళిపోయాడు భగవాన్.

ఏంటా పంతులు, అంత దూకుడు మీదున్నాడు. అన్నాడు కరణం.

ఉంటాడుంటాడు అంటూ, విసురుగా బయటకు వెళ్ళబోతున్న గోపీని బాబూ! పట్నంవెళ్ళి ఆ టెండర్ విషయం ఏమైందో కనుక్కొనిరా అన్నారు, ప్రెసిడెంట్ గారు.

అలాగే నంటూ వెళ్ళిపోయాడు గోపి.

* * *

టైమ్ మూడున్నర కావస్తోంది. ఎండాకాలం అవటాన సూర్యుని కిరణాలు తీక్షణంగా ఉన్నాయి. ప్రెసిడెంట్ గారు మాట్లాడిన తీరుకు అవమానభారంతో కృంగిపోతున్నాడు భగవాన్. ఇపుడే స్కూలుకెళ్ళి చేసేదేమీలేదు. కనుక ఊళ్ళో అద్దెకిచ్చే ఇళ్ళేమైనా ఉన్నాయేమో కనుక్కుందామనుకున్నాడు. దాదాపు ఊరంతా తిరిగాడు. పది, పదిహేను రోజుల్లో ఓ యిల్లు ఖాళీ కాగలదని అన్నారు. అందాకా స్కూల్లోనే కాలక్షేపం చేద్దామనున్నాడు.

* * *

టైమ్ ఏడున్నర కావస్తోంది. అక్కడ ఉన్న ఓ హోటల్లో టిఫిన్ చేసి, ఓ డజను అరటిపండ్లు కొనుక్కొని స్కూల్ కేసి నడిచాడు. స్కూల్ నైట్ వాచ్ మెన్ కు తన్నుతాను పరిచయం చేసుకొని రూం దొరికే వరకూ ఇక్కడే ఉండాలనుకుంటున్నాను. అని చెప్పాడు.

అలాగే బాబయ్యా! అని తను వేసుకొనే మంచాన్ని భగవాన్ కేసి, స్కూలు ప్రక్కనే ఉన్న తనగుడిసె నుండి చాప తెచ్చి తను వేసుకున్నాడు.

భోంచేద్దురు రండి బాబయ్యా!

హోటల్లో టిఫెన్ చేశాను, ఆకలిగా లేదని తను తెచ్చిన పండ్లిచ్చాడు సాంబయ్యకు.

మీరు తినండి బాబయ్యా! అంటూ ఇవ్వబోయాడు.


వద్దు, నువ్వు తీసుకెళ్ళు.

బలవంతం మీద మూడు పండ్లు తీసుకొనక తప్పలేదు భగవాన్లకు.

అంతకు క్రింతం తనపోస్టులో ఎవరు పనిచేసేవారో, స్కూలుకు సంబంధించిన తదితర వివరాలన్నీ తెలుసుడున్నాడు భగవాన్. చివరకు తెలుసుకున్న దేమంటే ప్రెసిడెంట్ గారికి అనుకూలంగా ఉన్నవారే ఆ వూర్లో బ్రతికి బట్ట కట్టగలుతారు, లేకుంటే ప్రెసిడెంట్ గారి చలువ వల్ల వేరొక వూరుకు ట్రాన్సఫర్ అవుతారని,

(తరువాయి 66 పేజీలో)

ఫోన్ నెం.: 21286



(28 పేజీ తరువాయి)

మెల్లగా నిద్రలోకి జారుకున్నాడు సాంబయ్య

క్రొత్త ప్రదేశమవటాన నిద్ర పట్టటంలేదు భగవాన్లకు.


♦ ♦ ♦

సాంబయ్య కూతురు రంగీ, ఐదేండ్ల కొడుకు రంగడూ పట్నమెళ్ళి మొదటాట సినిమా చూసుకొని చివరి బస్సులో దిగారు. వారితో పాటు ప్రెశిడెంట్ గారబ్బాయి కరణం, మున్సబుగారబ్బాయిలు (దుష్టత్రయం) కూడా దిగారు.

వాళ్ళను చూడగానే రంగికి కొంచెం భయమేసింది. నిద్రపోతున్న రంగడ్ని ఎత్తుకొని అడుగులేస్తుంది గబగబా. దుష్టత్రయం రంగినుద్దేశించి పిచ్చిమాటలు మాట్లాడ్తూ ఆమెననుసరిస్తూన్నారు. ఆమెకు గుండె అదురుతున్నాయి. చుట్టూ పొలాలు. గాంఢాంధకారం ఏవో పక్షుల కూతలూ, కప్పల బెకబెకలూ తప్ప మరే అలికిడీ లేదు. పొలం గట్టు వెంబడి వెళ్తే స్కూలుకు త్వరగా వెళ్ళొచ్చు. అలాగ గట్టుమీద వడివడిగా నడుస్తోంది. రోడ్డుమీదుగా వెళ్ళాల్సిన దుష్టత్రయం కూడా గట్టు మీదగా రావటంతో భయపడిపోయింది రంగి. తన మనసు కీడును శంకిస్తోంది. వేగం పెంచింది. ఇంకా పాతిక గజాల దూరంలో ఉంది. హఠాత్తుగా వెనుకనుంచి తన కొంగునెవరో లాగారు. భయకంపితమై వెనుదిరిగి చూసింది—ప్రెశిడెంట్ గారబ్బాయి. వెంటనే ఓ చేత్తో బలంగా చెంపమీద కొట్టింది. ఒక చేత్తో తమ్ముడ్ని ఎత్తుకొని మరో చేత్తో కొట్టటంచేత కాలుజారి తమ్ముడితో సహా పొలంలో పడింది రంగి. తమ్ముడి తల రాయికి తగలటంచేత నెత్తురోస్తోంది. రంగా! అంటూ తమ్ముడ్ని వళ్ళోకి తీసుకొని పైటకొంగుతో నెత్తురు తుడిచింది. రంగడికి స్పృహ తప్పింది.

దుష్టత్రయం చూపులు నమిలి మింగేసేలా ఉన్నాయి రంగిని. రాక్షసుల్లా దగ్గరకొస్తున్నారు. దగ్గరగా, ఇంకా దగ్గరగా. రంగి అలానే కూర్చొని వరిచేల వెనక్కు, వెనక్కు జరుగుతోంది. అమితంగా దుష్టత్రయం మీదపడటంతో పెద్దగా కేకేసింది.

నిద్రపట్టక సతమతౌన్న భగవాన్ లేచి టార్చిలైట్ వేసి నలువైపులా చూశాడు. రక్షించండి_రక్షించండి అరుస్తోంది రంగి. వెంటనే బయల్దేరాడు భగవాన్. అక్కడి దృశ్యం చూసి ఒక్కక్షణంపాటు నిశ్చేష్టుడైనాడు. మరుక్షణం దుష్టత్రయంపై విరుచుకు పడ్డాడు. రంగికి వంటినిండా గాట్లు పడ్డాయి. స్పృహ కోల్పోయింది. దుష్టత్రయం బెల్టులు తీశారు. పద్మవ్యూహంలో చిక్కిన అభిమన్యుడిలా ఉన్నాడు భగవాన్. తనలో




బనియన్ల తయారీలలో
మాదొక ప్రత్యేకత
అందుకే...
"టిప్ టాప్ బనియన్లు"
నాణ్యమునకు ప్రసిద్ధి చెందియున్నది.
"టిప్ టాప్"
బనియన్లు కొని ధరించి ఆనందించండి.
: తయారించువారు :
**Tip Top Hosiery Mfrs.,**
35-28, Dharapuram Road,
TIRUPUR-638 604.

ఓపిక క్షీణిస్తోంది. అలజడికి సాంబయ్యకు మెలుకవొచ్చింది పక్కన భగవాన్ లేడు. చేతికర్ర తీసుకున్నాడు. దూరంగా ఏవో ఆకారాలు ఉన్నాయని గ్రహించాడు. చీకటిగా ఉండటాన మనుషులు స్పష్టంగా కనబడుట లేదు. ముసలాడైనప్పటికీ తన సత్తువనంతా కూడగట్టుకొని పరుగులాంటి నడకతో అక్కడకు బయల్దేరాడు.

క్రిందపడ్డ భగవాన్పై దెబ్బలు పడ్తూనే ఉన్నాయి. వాళ్ళకు చేతులు నొప్పిపుట్టే వెళ్ళారో, లేకుంటే సాంబయ్య రాకను గమనించే వెళ్ళారో కానీ, వెళ్ళిపోయారు.

నీళ్ళు...నీళ్ళు...దాహం అంటున్నాడు భగవాన్. ప్రక్క కాల్వలోని నీళ్ళు దోసిలితో తెచ్చి నోటికందించాడు సాంబయ్య.

భగవాన్ కొద్దిగా కుదుట పడ్డాడు.

అక్కడో అమ్మాయి అంటూ రంగీ పడిఉన్న చోటుకు సాంబయ్యను తీసుకెళ్ళాడు భగవాన్.

రంగీ అంటూ రంగీ తలను తొడమీద పెట్టుకొని ఏడుస్తున్నాడు సాంబయ్య. రంగీ సాంబయ్య కూతురనీ, రంగడు కొడుకనీ అర్థమైంది భగవాన్కు.

రంగీ మొఖంమీద నీళ్ళు చల్లాడు భగవాన్. కాసేపటికి కళ్ళు తెరచి అటూ, ఇటూ చూసింది. తమ్ముడు, తమ్ముడు తమ్ముడికేం ఫర్వాలేదు, అక్కడున్నాడు అన్నాడు భగవాన్ రంగడు పడి ఉన్నవైపు వ్రేలు చూపిస్తూ. ఏంటమ్మా, ఇగ ఏమైందమ్మా? ఆతృతలో ఏడుస్తూనే అడిగాడు సాంబయ్య.


మరి, మరి.....ప్రెశిడెంట్ గారబ్బాయి, మున్సబుగారబ్బాయి, కరణంగారబ్బాయి నన్ను...నన్ను... చివరిసారిగా శ్వాశ విడిచింది తండ్రి వడిలోనే. అమ్మా! అంటూ బావురుమన్నాడు సాంబయ్య. భగవాన్ కళ్ళు అశ్రుపూరితాలైనాయి.

బాబూ, రంగా! అంటూ రంగడి దగ్గరకెళ్ళాడు సాంబయ్య. అతని కన్నీటి తాకిడికి రంగడికి స్పృహ వచ్చింది.

అయ్యా! అక్కేదీ? మరే-మేమొస్తోంటే...బాబూ! అంటూ రంగడ్ని కౌగలించుకున్నాడు సాంబయ్య.

There is Joy
Where there is !!

HIGH PRESSURE WATER SYSTEM




JOTHI
Engineering Works
Industrial Estate
MADURAI - 625 007.

--ATHMAS

ఈలోగా దుష్టత్రయం వారి తండ్రులతో సహా ప్రత్యక్షమైనారు.

బాబుగారూ! అంటూ ప్రెశిడెంట్ గారి కాళ్ళపై పడ్డాడు సాంబయ్య.

జరిగిందానికి చాలా బాధపడ్తున్నా, ఇలాంటప్పుడే మనం ధైర్యంగా ఉండాలి, లే సాంబయ్యా-లే-లే! అంటూ సాంబయ్యను లేపారు ప్రెశిడెంట్ గారు.

ఆ పంతులు స్కూల్లో పడుకుంటానన్నపుడే నాకను మానమేసింది అన్న ప్రెశిడెంట్ గారి మాటకు వంత పాడారు మిగిలినవారు.

ప్రెశిడెంట్ గారూ! పెద్దగా అరవాలనుకున్నా అరవలేకపోయాడు భగవాన్. బాబుగారూ! ఆశ్చర్యంతో భయంగా చూశాడు సాంబయ్య, సాంబయ్య మాటలు పట్టించుకోలేదు ప్రెశిడెంట్ గారు,

దెబ్బల నొప్పితో బాధపడ్తూన్న భగవాన్ వైపు కోపంగా చూస్తూ వీడ్ని...వీడ్ని...ఇంతటితో వదలకూడదు. కన్నె పిల్లని చెరచటమేగాక హత్యకూడా చేస్తాడా? అంటూన్న ప్రెశిడెంట్ గారి మాటలు విని భయకంపితుడైనాడు భగవాన్.

సాంబయ్య... బాబుగారూ! పంతులు గారికేం తెలీదు అనీ అనక ముందే నిజానిజాలు నాకు తెలుసు, వీడ్ని పోలీసుల కప్పగిస్తేగానీ.....! అనె ప్రెశిడెంట్ గారి మాటలు.

పోనీలే నాన్నా - ఏదో వయసులో ఉన్నాడు కదా- ఈ దుష్టున్ని మరో వూరుకు ట్రాన్స్‌ఫర్ అయ్యేలా చేయండి, చాలు అన్నాడు ప్రెశిడెంట్ కుమార్డు. వంత పాడారందరూ.

సరే! రేపే ఆ ఏర్పాట్లు చేస్తాను అంటూ ప్రెశిడెంట్ బయలుదేరగా అతన్ననుసరించారు తదితరులు.

భగవాన్, సాంబయ్యకు దగ్గరగా వచ్చి నువ్వు... నువ్వు...కూడా అంటూన్న భగవాన్‌తో బాబుగారూ మీరు...మీరు...మా పాలిటిదైవం బాబయ్యా, మీరెంతో పుణ్యాత్ములు, నిజం నాకు తెలుసు కానీ నిజం ఇదీ, అని చెప్పినా పోలీసులు నమ్మరు. నమ్మినా, నమ్మకపోయినా ఆ తర్వాత మీరూ, నేనూ భూమ్మీద ఉంటామన్న నమ్మకం లేదు. కూతుర్ని పోగొట్టుకున్నాను. నేను పోయినా ఫర్వాలేదు, కానీ....కానీ....దేముడిలాంటి మీరు పోకూడదు బాబయ్యా,...పోకూడదు....మీరెక్కడ, ఏ ఊర్లో ఉన్నా రోజూ గుర్తొస్తారు బాబయ్యా, మిమ్మల్ని మర్చిపోలేను. ఇపుడు "నిజం నిద్ర-పోతోంది" బాబయ్యా!...ఏదో ఒకనాటికి నిజం కళ్ళు తెరవక మానదు, ఆ రోజు కోసం ఎదురు చూద్దాం, అందాకా నిజం నిద్రపోతూనే ఉంటూంది.

★




Regd No. 6233

Phone: 21852

• కలర్ బనియన్లు,

• డోరియా,

• జెట్టీలు.

Our Sister Concern: JEYA KAMACHI KNITTERS.